# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 15 సెప్టెంబరు , 2025 | పేజీలు : 03





పోరాట యోధులను అందించిన పోరాటాల పూరిటి గడ్డ పలివెల

# రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం,నిబద్ధత,త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు గన్నా చంద్ర శేఖర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆది వారం హుజూర్‌నగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివా ళులు అర్పించారు. సిపిఐ హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ,కొప్పోజు సూర్యనారాయణ,కందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ సాయుధ పోరాట వార సులు కమ్యూనిస్టులే నని, పోరాట చరిత్ర చెరిపితే చెరిగిపో నిదని, అదే స్ఫూర్తితో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం భవనం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. మునగాల పరగాణ ప్రాంతంలో 36 మంది వీరమరణాలు పొందారని, 26 మంది కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈప్రాంతంలో ముఖ్యులు సీమ గురవయ్య తొలి అమరుడని, ఉప్ప రామయ్య, గట్టు గోపాలకృష్ణయ్య, కేశబోయిన ముత్తయ్య, సుంకర లక్ష్మి నర్సయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల రఘు నాథం లు పోరాటాలు చేసినవారిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, సాలె రవి, శివ, కొండగాని శ్రీను, దేశగాని శ్రీను, జక్కుల శేఖర్, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, స్టాలిన్‌రెడ్డి, బచ్చల కూర స్వరాజ్యం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఆదివారం సిపిఐ తిరుమలగిరి మండల సమితి ఆధ్వర్యంలో తొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజక వర్గ ఇంచార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్‌డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపి రాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు ఎండి ఇక్బాల్, గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియో జక వర్గ కార్యదర్శి మనోజ్ కుమార్, సత్తయ్య, బొండ్ల వెంకన్న, కనుక అశోక్, శ్రీరాములు, ఎండి మునిసా, రామ స్వామి, విజయ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర అన్నారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాల నకు వ్యతిరేకంగా సాగిన మహోత్తర సాయుధ పోరాటానికి రావి నారాయణరెడ్డి, మొయినోద్దీన్, దొడ్డి కొమురయ్యల నాయకత్వంలో సాగిన ఈపోరాటంలో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి, దున్నేవాడికి భూమి కావాలని జాకీర్ధారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య, సినియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను,నిజాం నవాబును తరిమికొట్టిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్ లు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షి కోత్సవాల సందర్భంగా మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో సాయుధ పోరాట అమరవీరులు మామిల్ల



లింగయ్య,ఎలిమినేటి రాంరెడ్డి స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్కల అంజయ్య, రైతు సంఘం మండల అధ్య క్షులు అలవాల నరసింహ,చల్లం పాండురంగారావు, జిల్లా బాలకిషన్,మాజీ ఎంపిపి కొట్టం యాద య్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి శిరసావాడ నరసింహ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రైతాంగ సాయుధ పోరాట దినో త్సవం జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో గల రైతాంగ సాయుధ పోరాట నాయకులు ముదిగొండ జమ్మయ్య దుర్గపతి గౌరయ్య వర్రె నరసయ్యల స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, సిపిఐ గ్రామ కార్యదర్శి ముదిగొండ ఠాగూర్, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ శ్రద్ధాంజలి ఘటించారు.



# మినీ నయాగరా...
# ఎత్తిపోతల జలపాతం..

### పరవళ్ళు తొక్కుతున్న జలపాతం...
### పర్యాటకులను కనువిందు చేస్తున్న మినీ నయాగరా ...

**ప్రజాపక్షం/నందికొండ:** భారీ వర్షాలకు పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జల పాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతాలలో భారీగా వర్షలు కురుస్తూ ఉండటంతో ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. నల్లమల నుంచి పరవళ్ళు తొక్కుతూ వచ్చే మూడు వాగుల సంఘమమే ఎత్తిపోతల జలపాతం ఈ నీరు 70 అడుగుల ఎత్తు నుంచి కిందకు ప్రవహిస్తూ ఉండటంతో జలపాతం నయాగరా అందాలను తలపి స్తోంది. నాగార్జునసాగర్ నుంచి మాచర్ల మార్గంలో 15 కి.మీ దూరంలో ఉన్న ఈ ఎత్తిపోతల జలపాతం 70 అడుగుల ఎత్తైన జలపాతం. కృష్ణానది ఉపనది అయిన నక్కవాగు, చంద్రవంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జల పాతం. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు పాల నురగల జలపాతా లతో పర్యాటకులను ఎంతో అబ్బురపరుస్తుంది.నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఎత్తిపోతలకు నీటి ప్రవాహం ఉధృతంగా ఉండ టంతో మట్టితో కూడిన ఎర్ర నీరు వచ్చి చేరుతుంది ఆ నీరు అంత ఎత్తైన కొండల



నుంచి కిందకు పడుతుండటంతో పర్యాటకులు ఆ సుందర దృశ్యాన్ని చూసేం దుకు బారులు తీరుతున్నారు.అటు సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునకొండ, మ్యూజి యంను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు మినీ నయాగరా ఎత్తిపోతల చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పర్యావరణ ప్రేమికులతోపాటు ఇతర రాష్ట్రాల పర్యావరణ ప్రేమికులు కూడా జలపాతాన్ని చూసేందుకు ఆసక్తిని చూపుతున్నారు.ఈ జలపాతం సుమారు 3 కి.మీ మేర ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది.





## హిందీ ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాపక్షం/బీబీనగర్ : జాతీయ హిందీ భాష దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హరిక ఉన్నత పాఠశాలలో హిందూ ఉపాధ్యాయురాలిని హసీనా బేగంలో శాలువా పూలమాలతో పాఠశాల కరస్పాండెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ భాష వచ్చినట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా జీవిం చవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపా ధ్యాయులు కవిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో మొక్కలను నాటిన ముస్లిం సోదరులు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండలంలోని అవంతీపురం శివారులోని మస్జిద్ అరాఫత్ పర్యవే క్షణలో ఉన్న ఈద్గాలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులు సుమారు 250 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో సుమారు 2వేల మొక్కలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాటి వాటికి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి పరిరక్షించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.హాఫీజొద్దీన్, ఎండి.మహబూ బ్అలీబాబా, ఖుర్షాన్అలీ, సోనిసమద్, ఎండి.మోయినొద్దీన్, జమాత్పాషా, ఖాజా నాజీ మొద్దీన్, ఎండి.అస్లాం, నాహిద్, ముజీబ్, పర్వేజ్, జహంగీర్, ఖాజా హమీదొద్దీన్, వెంకన్న తదిత రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాపక్షం/ రామన్నపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదు వుకున్న 1986/87 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రం లోని మల్లికార్జున ఫంక్షన్హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా 39 సంవత్సరాల తరువాత కలు సుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలిం గనం చేసుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో 70మంది పూర్వ విద్యా ర్థులు పాల్గొన్నారు.



## పర్యావరణం పట్ల అవగాహన కల్పించడమే గ్రీన్‌క్లబ్ లక్ష్యం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రతి ఒక్కరికి పర్యావ రణం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా గత తొమ్మిది సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ముందుకెళ్తుం దని క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. ఆది వారం సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డలోని శివసాయి పిరమిడ్ కేంద్రంలో తొమ్మిదో వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం చిన్న వయస్సు నుంచే పిల్లల్లో పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలి పారు. భూ, జల, వాయు కాలుష్యం నివారించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రజలను చైతన్యం చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ఒక్క సూర్యాపేటలోనే కాకుండా ట్రస్ట్ సభ్యులు దేశవిదేశాల్లో పర్యావరణ పరిరక్షణ అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రకటించారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు మారం పవిత్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జె శశిధర్, డాక్టర్ తోట కిరణ్, మీలా మహదేవ్, బొలిశెట్టి మధు, మిర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు కోసం నిరాహార దీక్షలు



ప్రజాపక్షం/ రామన్నపేట: పెన్షన్ల పెంపు కోసం ఈనెల 20న డివిజన్ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపడుతు న్నట్లు ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేం దర్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని ఎన్నారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ.6వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జిల్లా వ్యాప్తంగా డివిజన్ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలి పారు. వికలాంగులకు విద్య, వైద్యం, ఉపాధి అవకా శాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం ఇండ్లు ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులు అందించాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జడల లక్ష్మణ్, జెల్ల ఉప్పలయ్య, ముసుకు తిరుమలరెడ్డి, దేశపాక సైదులు, బండమీది వెంకన్న, కంబాలపల్లి సైదులు, ధనమ్మ, కలీం, సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్ర ప్రభుత్వం పెండిం గ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఫీజు రియం బర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకంపై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారని, ఇది సహించని పాలకులు అనేక నిబంధనలను పెట్టి పథకానికి తూట్లు పొడుస్తు న్నారని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం ఎత్తివేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట కళాశాలలు బంద్‌ను పాటించేందుకు సిద్ధమవుతున్నా రని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకో వాలన్నారు. కార్యక్రమంలో మచ్చ వంశీ, నల్లగంతుల అజయ్, రవిశంకర్, సాయి, అజయ్, ఫయాజ్ తదిత రులు పాల్గొన్నారు.

## కల్లుగీత వృత్తిలో ఉపాధి ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/ రామన్నపేట: కల్లుగీత వృత్తిలో ఉపాధి ఆధునీకరణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవా లని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థాని కంగా నిర్వహించిన సంఘం మండల మాదవ మహస భకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి 5లక్షల కుటుంబాలు ఉపాధి పొందు తున్నారని కల్లు గీత కార్మికులకు బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలన్నారు. కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించాలని, మోటార్ బైక్‌లు అందించా లని, గీతన్న బంధు పేరుతో రూ.10లక్షలు ఇవ్వాలని, పెన్షన్‌ను రూ.5వేలకు పెంచాలని, గుర్తింపు కార్డులు అందించాలని, కార్మికులకు ఉపాధి కల్పిం చాలని అన్నారు. ప్రభుత్వ లిక్కర్ పాలసీ ద్వారా రోజు రోజుకు వృత్తి దెబ్బతింటుం దని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, జిల్లాలో నీరాతాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను త్వరగా ప్రారంభించి ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాల రాజు, నాయకులు ఎర్ర రవీందర్, కునూరు మల్లేశం, కూనూరు సాయి, మునుకుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేం దర్, తూర్పునూరు శ్రీనివాస్, బైరు రామకృష్ణ, శ్రీను, జాంగిర్, గంగదేవి, అంజయ్య, ఆంజనేయులు, అశోక్ గౌడ్, కనకయ్య, కాటమయ్య, నవీన్, దశరథ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





## యోగాతో ఆరోగ్యం పదిలం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. జూన్ 20న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించు కొని హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన యోగా దినోత్స వంలో పాల్గొన్న వారికి ఆదివారం ఆయన ఘనంగా సన్మానిం చారు. తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ తరుపున మిర్యాలగూడకు చెందిన కోల సైదులును ఆయన సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యోగ సాధనపై ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యోగా ద్వారా సమాజానికి మంచి ఆరోగ్యాన్ని, ఆనందకరమైన జీవితాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సైతం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, యోగా టీచర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సాదాబైనమాల క్రమబద్ధీకరణతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; సాదాబైనమాల క్రమబద్ధీకరణతో రాష్ట్రంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఒక ప్రటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నేరవేరుస్తుందని అన్నారు. సాదా బైనమాల క్రమబద్ధీకరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఓఆర్ 2025 భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి సెక్షన్6, సబ్ సెక్షన్1 ద్వారా సాదాబైనమాల సమస్యలు ఎదుర్కొంటున్న సుమారు 10 లక్షల మంది రైతుల దరఖాస్తులకు క్రమబద్ధీకరణకు ఆమోదం రావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవరకొండ ఎంఎ ల్ఏ నేనావత్ బాలునాయక్‌లకు రైతుల తరుపున ఈ సందర్భంగా వేమన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంతరజిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు కృష్ణవేణి విద్యార్థి ఎంపిక



ప్రజాపక్షం/ రామన్నపేట: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థి మేడబో యిన మత్స్యగిరి అండర్14 జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొని అంతర్ జిల్లాల స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి అన్నారు. అంతర్‌జిల్లాల పోటీలకు ఎంపికైన మత్స్యగిరిని, పాఠశాల పీఈటీ ప్రవీణ్‌కుమార్‌ను, ప్రిన్సి పాల్ బి.యాదగిరి, డైరెక్టర్ మణితోపాటు ఉపాధ్యాయులు రషీద్, మురళీ, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, లక్ష్మీ దేవి, మహా లక్ష్మీ, లావణ్య, వినోద, శ్రావణి తదితరులు అభినందించారు.

## ఘనంగా ఆర్‌డిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/చివ్వెంల : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోద ర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై కేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంచారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, వే ములపల్లి వాసుదేవరావు, వెన్న మధుకర్ రెడ్డి, అమరారపు శ్రీని వాస్, అప్పిరెడ్డి, చక్రు నాయక్, బోడబల్ల శ్రీను పాల్గొన్నారు.

## రైతులకు రంధీలేని పాలన అందించిన కెసిఆర్

ప్రజాపక్షం/డిండి; ఒక్క బస్తా యూరియా కోసం చెప్పులు, పట్టా పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి గంటల తరబడి నిలబడి రైతులు వానలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం డిండిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుకి యూరియా బస్తా కూడా దొరకని పరిస్థితి ఎదురైందని, రైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డికి దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉందని అన్నారు. రైతులు యూరియా కోసం అరిగోసలు పడుతుంటే కనీసం ప్రభుత్వంలోచలనం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో నెట్టి అధికారంలోకి రావడం జరిగిందని వచ్చాక ప్రజలను, రైతులను మోసం చేస్తూనే ఉన్నారని రమేష్‌నాయక్ ఎద్దేవాచేశారు.

## దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం నూతన కమిటీని పట్టణంలోని షాబునగర్ పాఠశాలలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చనుమోలు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు వారు పనిచేస్తున్న స్థలాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన వసతి సౌకర్యాల కోసం జిల్లా శాఖ తరుపు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి వారికి అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తామన్నారు. కాగా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శిగా బంటు నాగేందర్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల సురేందర్, రుద్రాక్ష సీనయ్య, షేక్ సయ్యద్ హుస్సేన్, సైదాచారి, నాగభూషణచారి, జానయ్య, సరిత, జానకమ్మ పాల్గొన్నారు.

## సిరివెన్నెల జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని సిరిమువ్వ నాట్యాలయానికి చెందిన శ్రీపాద సిరివెన్నెల జాతీయ స్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో ప్రథమ స్థానం సాధించి అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా నాట్య గురువు కలకొండ రాము మాట్లాడుతూ సిరిమువ్వ నాట్యాలయలో ఎంతో మంది చిన్నారులు కూచిపూడి నేర్చుకోని అవార్డులు సాధించారని అన్నారు. శనివారం సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివవర్సిటీ ఎన్‌టీఆర్ ఆడిటోరియంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో సిరివెన్నెల ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని సాధించి అవార్డు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. సిరివెన్నెల 2023 నుంచి ఇప్పటివరకు ఎన్నో బహుమతులు సాధించిందని మరెన్నో అవార్డులు సాధించాలన ఆయన ఆకాంక్షించారు.



## రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షుడిగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా ఉపేందర్‌రెడ్డితోపాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి శ్రీశైలంలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన ఈ సంఘం ద్వారా మానసిక ప్రశాంతతో కూడిన జీవన విధానం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రిటైర్మెంట్ తరువాత సంభవించే ఆకస్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ సంక్షేమ సంఘం కృషి చేస్తుందన్నారు. కోశాధికారిగా రమేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా గుప్తా, ఉపాధ్యక్షుడిగా ఎడ్విన్, ఘని, సంయుక్త కార్యదర్శిగా యూసుఫ్ అలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సంపత్, ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో యాదవులకు ప్రాధాన్యం కల్పించాలి...



ప్రజాపక్షం/డిండి; రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవ్‌లకు ప్రాధాన్యం కల్పించాలని ఉస్మానియా ఉద్యమ నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ డిండి మండల కార్యనిర్వహక అధ్యక్షులు శిమర్ల అశోక్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని తవక్లాపూర్, శేషాయికుంట గ్రామ నూతన కమిటీలను మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ఆంజనేయులులతో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం మండలంలో అత్యధికంగ ఉన్నటువంటి యాదవులకు అత్యధిక స్థానాలు కేటాయించి తగిన న్యాయం చేయాలని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా యాదవులు రాజకీయ అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో నక్క శ్రీనివాస్, మల్లేష్, రమేష్, శ్రీను, వెంకటమ్మ, నిరంజన్, జంగయ్య, మల్లేష్, నాగలక్ష్మి , మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అనేక రుగ్మతులు నయం




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: యోగా నేటి మానవ దైనందిక జీవితంలోఒక భాగం కాబోతున్నదని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో12వ సీనియర్ అంతర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ సందర్భంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ వల్ల, శారీరక దారుఢ్యమే కాకుండా మానసిక వికాసము క్రమశిక్షణ అలవడుతుందనిఅన్నారు. ఈ సందర్భంగా యోగా విన్యాసాల్లో ప్రావీణ్యం ప్రదర్శించిన పలువురికి మెమెంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యోగా ఫడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ మనోహర్,తెలంగాణ యోగ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం సుధాకర్ రెడ్డి,డాక్టర్ పుల్లారావు,మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరిగిరి వెంకట్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్,యోగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

## చేనేత హస్తకళ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్ లోఏర్పాటుచేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ సాల్స్‌ను మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శనను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని చేనేత కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు.స్టాల్స్ నిర్వాహకులు కే ఉమేష్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ఈనెల 28 తేదీ వరకు కొనసాగుతుందని తెలియజేశారు.ఈ ఎగ్జిబిషన్లో చేనేత వస్త్రలు సంబంధించి, పొందూరు, చేబ్రోలు, పోచంపల్లి, పొద్దుటూరు,మంగళగిరి, గద్వాల, చీరాల, ఢిల్లీ చందేరి, బెంగాలీ బెనారస్ కోట బాంబే రెడీమేడ్స్ కలంకారీ సారీస్ డ్రెస్ మెటీరియల్స్ బెడ్ షీట్స్, తోపాటు హస్తకళలకు సంబంధించిన కొండపల్లి ఏటిపాక బొమ్మలు హైదరాబాద్ నుంచి ముత్యాలు గ్రామ ఉద్యోగ ఆయుర్వేద ఔషధాలు లెదర్ బ్యాగులు మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఇవన్నీ తక్కువ రేట్లకు నాణ్యమైనవి ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, అనిల్ నాయక్ తదితరులు ఉన్నారు.





## రైతులకు యూరియా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపక్షం/దేవరకొండ; ఒక్క బస్తా యూరియా కోసం చెప్పులు, పట్టా పాస్ పుస్తకాలు లైన్లో పెట్టి గంటల తరబడి నిలబడి రైతులు వానలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రుకుమార్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుకి యూరియా బస్తా కూడా దొరకని పరిస్థితి ఎదురైందని, రైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డికి దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉందని అన్నారు. రైతులు యూరియా కోసం అరిగోసలు పడుతుంటే కనీసం ప్రభుత్వంలోచలనం లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని పిఏసిఎస్‌కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రింబవళ్ళు తిండి నిద్రాహారాలు మాని రైతులు పడిగాపులు కాసినా యూరియా దొరకని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు



ప్రజాపక్షం/డిండి; డిండి మండల కేంద్రంలోని అక్షర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి యజమాన్యం ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ (శస్త్ర చికిత్స)లు నిర్వహించారు. మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేసి వారికి కంటి చూపును అందించడమే లక్ష్యంగా ఆసుపత్రి యాజమాన్యం ప్రజా వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. పరిసర గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన చికిత్స అందిస్తున్న అక్షర కంటి ఆసుపత్రి యాజమాన్యం ఆసుపత్రి ఏర్పాటు చేసి అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతున్నారు. మరోసారి ఆదివారం దాదాపు 10 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. డా. మహేందర్, ఆసుపత్రి యాజమాన్యం రమేష్, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో పుట్టినరోజు వేడుకలు

ప్రజాపక్షం/చండూరుః నల్లగొండ పట్టణంలోని పానగల్లు లో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో జయమ్మ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ కుమార్తె వేదశ్రీ పుట్టినరోజు వేడుకలను ఆదివారం చారుమతి చైల్డ్ కేర్ లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారాన్ని నిత్యవసర వస్తువులతో పాటు పండ్లు ,స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తాత కీర్తిశేషులు బొమ్మరబోయిన మల్లయ్య చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి వాయిస్ అధ్యక్షురాలు సరిత, చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ నిర్వాహకురాలు నాగ సేనారెడ్డి, బకరం వెంకన్న, యాదగిరిగౌడ్, షరీష్ బాయ్ పాల్గొన్నారు.

